క్లుప్తంగా

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

వేమూరు: ప్రతి వ్యక్తీ తనకు వచ్చే ఆదాయం, చేసే ఖర్చుల గురించి అవగాహన కలిగి బాధ్యతగా ఉండాలని బాపట్ల జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పి.కృష్ణ నాయక్ చెప్పారు. చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ కార్యాలయంలో గురువారం బ్యాంక్ వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కృష్ణనాయక్ మాట్లాడుతూ నేటి పొదుపే రేపటి రక్షణ అనే నినాదంతో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను నిర్వహిస్తున్నట్టు వివరించారు. కార్యక్రమంలో ఫైనాన్షియల్ లిటరేచర్ కౌన్సిల్ శాస్త్రీ, బ్రాంచి మేనేజరు డి.వెంకటేష్, వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం రాము పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలకు భూమి పూజ



భట్టిప్రోలు: గూడు లేని వారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇళ్ల స్థలాలు అందజేసి గృహాలు కట్టుకునేందుకు ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమని భట్టిప్రోలు సర్పంచ్ దారా రవి కిరణ్మయి పేర్కొన్నారు. భట్టిప్రోలు జగనన్న కాలనీ లే-అవుట్‌లో గృహ నిర్మాణాలకు గురువారం నిర్వహించిన భూమి పూజ కార్యక్రమాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. అందరూ ఇళ్లు కట్టుకుని స్థిరపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు సాగర్, శిరీష, వైఎస్సార్ సీపీ నాయకులు దారా చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ నియామకం

చెరుకుపల్లి: గ్రామ వలంటీర్ బాధ్యతగా పనిచేయాలని, అందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని మండల పరిషత్ అధ్యక్షుడు మత్తి దివాకర రత్నప్రసాద్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో చెరుకుపల్లి-2 సచివాలయ పరిధిలోని 6వ క్లస్టర్‌కు కొత్తగా నియమితులైన వలంటీర్ నాగుల శ్రీనివాసరావుకు గురువారం నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు నాగుల నరసిహరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు దొంతిబోయిన వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పనుల పరిశీలన

పెనుమర్రు(వేమూరు) గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో చేపట్టిన పనులు త్వరగా ప్రారంభించాలని మండల ప్రత్యేకాధికారి పద్మజ తెలిపారు. వేమూరు మండలంలోని పెనుమర్రు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి కేటాయించిన నిధులతో చేస్తున్న కమ్యూనిటీ హాల్ ప్రహరీ నిర్మాణం పనులను గురువారం ఆమె పరిశీలించారు. అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. పెనుమర్రు గ్రామ సచివాలయం పరిధిలోని పెనుమర్రు, కోడిపర్రు గ్రామాల్లోని జగనన్న కాలనీలనూ ఆమె పరిశీలించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జీ ఎంపీడీవో సునీత, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


మద్యం విక్రేత అరెస్టు

పిట్టలవానిపాలెం: మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు చందోలు ఎస్‌ఐ రాజశేఖర్ తెలిపారు. పిట్టలవానిపాలెం మండలం రెడ్డిపాలెం సెంటర్‌లోని రెడ్డి చికెన్ సెంటర్ నిర్వహిస్తున్న రామకృష్ణారెడ్డి గురువారం మద్యం విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకుని అతని వద్ద ఉన్న 16 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్‌ఐ తెలిపారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరు పరిచినట్లు వెల్లడించారు.

ఆనందీశ్వరస్వామికి అభిషేకాలు

చెరుకుపల్లి: గంగాంబికా సమేత ఆనందీశ్వర స్వామికి మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నిత్య అభిషేకాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకుడు ప్రయాగ రాంబాబు శర్మ పేర్కొన్నారు. గురువారం రాంబాబు మాట్లాడుతూ మండలంలోని గుళ్లపల్లిలో వేంచేసిన గంగాంబికా సమేత ఆనందీశ్వర స్వామి ఆలయంలో 18వ తేదీ శనివారం తెల్లవారుజామున మూడు గంటల నుంచి స్వామికి నిత్య అభిషేకాలు జరుగుతాయని, అదేరోజు రాత్రి 11.45 గంటలకు లింగోద్భవ సమయంలో 108 లీటర్ల ఆవు పెరుగుతో, 108 కేజీల ఆవు నెయ్యితో, 108 లీటర్ల మిశ్రమ ఆవు పాలతో, మరికొన్ని విశేష ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించనున్నట్లు వివరించారు. 19న ఆదివారం ఉదయం శాంతి కల్యాణం జరుగుతుందని పేర్కొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం



బాపట్ల: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని రిటైర్డు జిల్లా జడ్జి ఎస్.విక్టర్ ఇమ్మానుయేల్ పేర్కొన్నారు. బాపట్లలోని విద్యుత్ ఈఈ కార్యాలయంలో విద్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సేవా లోపం తలెత్తినప్పుడు, వినియోగదారులకు తగిన న్యాయం చేయడానికి తమ శాఖ కృషి చేస్తోందని ఎస్ఈ ఆవుల మురళీకృష్ణయాదవ్ పేర్కొన్నారు. అదాలత్‌లో మొత్తం 9 సమస్యలపై అర్జీలు వచ్చాయని వివరించారు. కార్యక్రమంలో సాంకేతిక సభ్యులు కె.వెంకటకృష్ణ, స్వతంత్ర సభ్యులు ఎ.సునీత, జి.ఆంజనేయులు, ఏఈ పెరుగు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ సంతోషం

- ఎమ్మెల్యే కోన రఘుపతి
- గణపవరంలో గడప గడపకు మన ప్రభుత్వం



గణపవరంలో మహిళకు సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేసిన ఎమ్మెల్యే కోన రఘుపతి

కర్లపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే కోన రఘుపతి చెప్పారు. కర్లపాలెం మండలంలోని గణపవరం గ్రామంలో గురువారం ఎమ్మెల్యే కోన రఘుపతి అధికారులు, పార్టీ నాయకులతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు. తొలుత గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం వైఎస్సార్ విద్యుత్ యూనియన్ క్యాలెండర్లను, డైరీలను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఆయా పార్టీలకు చెందిన వారికే మంజూరయ్యేవని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయిన తరువాత పార్టీలకతీతంగా అర్హత ఉన్న అందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నారని చెప్పారు. గతంలో పింఛను కోసం 65 ఏళ్లుగా ఉన్న అర్హత వయస్సును 60 ఏళ్లకు తగ్గించి కొత్తగా లక్షల మందికి పింఛన్లు మంజూరు చేశారని వివరించారు. ఈ మూడున్నరేళ్లలో ప్రతి కుటుంబానికీ రూ.లక్ష నుంచి రూ.3 లక్షలకుపైగా అందిందని, అదీ ఎలాంటి అవినీతికీ తావు లేకుండా లబ్ధిదారుని ఖాతాలోకే నేరుగా జమ అయిందని వెల్లడించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవరకొండ అంకమ్మ, ఎంపీటీసీ సభ్యులు దిండి నాగలక్ష్మి, వైఎస్సార్ సీపీ కర్లపాలెం మండల అధ్యక్షుడు దొంతిబోయిన సీతారామిరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పందరబోయిన సుబ్బారావు, కో- ఆప్షన్ సభ్యుడు అమీర్‌బేగ్, పార్టీ నాయకులు కూచిపూడి శ్యామ్యూల్ జాన్, పిట్టు నాగరాజురెడ్డి, పులుగు స్వామిరెడ్డి, అక్కల శ్రీనివాసరెడ్డి, యల్లావుల ఏడుకొండలు, ఆట్ల నాగేశ్వరరెడ్డి, భావన్నారాయణ, తాండ్ర సాంబశివరావు, ఆసిఫ్ అలీ, పరమానందకుమార్, పివి సురేష్, శివారెడ్డి, అయ్యప్పరెడ్డి, గొర్ల సుబ్బారావు, రవికుమార్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై సమీక్ష

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ బాజీ

పిట్టలవానిపాలెం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ షేక్ బాజీ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం జరిగింది. సంక్షేమ పథకాల అమలు గురించి ఎంపీపీ సమీక్షించారు. పిట్టువారిపాలెం సర్పంచ్ యేత్ర అశ్విని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పిట్టువారిపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులను డెప్యూటేషన్‌పై వేరొక పాఠశాలకు పంపించారని, ఓ ఉపాధ్యాయుడు పాఠశాలలో విధులు నిర్వహించకుండా ఎంఈఓ కార్యాలయానికి వెళ్తున్నారని వివరించారు. ఈ విషయాన్ని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతికి, డీఈఓకు తెలియజేశామని వెల్లడించారు. అల్లూరు లక్ష్మీనరసింహస్వామి ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ వాలి వెంకట శివారెడ్డి మాట్లాడుతూ అల్లూరు శివారు రెడ్లపాలెం మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయుని పోస్టు మంజూరైందని, భర్తీ చేయలేదని ప్రశ్నించారు. కొత్తపాలెం సర్పంచ్ దోమ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ తమ గ్రామంలో ఎయిడెడ్ పాఠశాల పరిస్థితి ఏమిటని అడిగారు. ఎంఈఓ ఉయ్యూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పిట్టువారిపాలెం పాఠశాల నుంచి ఇద్దరు ఉపాధ్యాయులను డెప్యుటేషన్‌పై వేరొక పాఠశాలకు పంపామని, ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంకా నలుగురు విద్యార్థులు ఉన్నట్లైతే, పోస్టులు ఉండేవని, వివరించారు. మరో ఉపాధ్యాయుడు ఎంఈఓ కార్యాలయానికి వస్తున్నారనేది వాస్తవం కాదన్నారు. ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రభుత్వ నిర్ణయమని తెలిపారు. కొత్తపాలెం వద్ద ఎయిడెడ్ పాఠశాలను తాను ప్రత్యేకంగా ఏర్పాటు చేశానని తెలిపారు. బాల్య వివాహాల నివారణకు సహకరించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణకుమారి ప్రజాప్రతినిధులను కోరారు. సమావేశంలో వైస్ ఎంపీపీలు దెందుకూరి సీతారామరాజు, చేబ్రోలు కృపానందం, డెప్యూటీ తహసీల్దార్ చరణ్, ఎంపీడీఓ పద్మజ, ఎంపీటీసీ సభ్యులు గంగయ్య, విజయరాజు, కరీమున్నీసా, కత్తి కాంతకుమారి, సర్పంచ్‌లు మంతెన గంగరాజు, బొలగాని అరుణకుమారి సుబ్బారావు, మాధవరావు, మండే విజయ్‌కుమార్, శ్యామల వీరారెడ్డి పాల్గొన్నారు.

కోదండ రామస్వామి గుడిలో వార్షికోత్సవ పూజలు



కోదండ రామస్వామి ఆలయ వార్షికోత్సవ పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే కోన రఘుపతి

నాగరాజుపాలెం(కర్లపాలెం): గ్రామంలోని కోదండ రామస్వామి ఆలయ వార్షికోత్సవ పూజలు ప్రతిష్టాచార్య రాజగోపాలాచార్యులు, కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ వార్షికోత్సవంలో భాగంగా ప్రతిష్టాచార్య రాజగోపాలాచార్యులు కోదండ రామస్వామి ఆలయానికి హనుమత్ సమేత సీతారామ లక్ష్మణ ఉత్సవ విగ్రహాలను బహూకరించారు. ఉత్సవ విగ్రహాలకు ధాన్యాదివాసం, జలాదివాసం, క్షీరాదివాసం పూజలు చేసి పలు రకాల పూలతో అభిషేకం చేశారు. అనంతరం సీతారాముల శాంతి కల్యాణం నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే కోన రఘుపతి, గ్రామ సర్పంచ్ మస్తాన్‌బీ పాల్గొన్నారు. తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం గ్రామపెద్దల ఆధ్వర్యంలో జరిగిన అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు సీతారామిరెడ్డి, శివారెడ్డి, పరమానందకుమార్, తాండ్ర సాంబశివరావు, మస్తాన్‌వలీ, తుమ్మా పోలిరెడ్డి, వేగేశన నరేంద్ర వర్మ, నక్కల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల తనిఖీ

రేపల్లె రూరల్: అంగన్‌వాడీ కేంద్రాలలో, పాఠశాలలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి విలియమ్స్ చెప్పారు. సచివాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలల్లో అమలవుతున్న జగనన్న గోరుముద్ద కార్యక్రమాల తనిఖీలో భాగంగా ఆయన మండలంలోని కైతేపల్లి గ్రామంలో పర్యటించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాల, సచివాలయాన్ని పరిశీలించారు. పౌష్టికాహారం అందించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం సచివాలయ కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఇదిలా ఉంటే బేతపూడిలోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను తహసీల్దార్ మల్లికార్జునరావు తనిఖీ చేశారు.

నానుతాడు బహూకరణ

బాపట్ల: బాపట్ల పట్టణంలోని గంగా పార్వతివర్ధనీ సమేత సోమేశ్వరస్వామి దేవస్థానానికి రూ.1.75 లక్షల విలువైన నానుతాడును దాతలు ఆలయ చైర్మన్ కోళ్ళపూడి శివరామప్రసాద్‌కు అందించారు. కల్యాణం బాలవెంకటకృష్ణ ఆయన భార్య సరస్వతి, వెంకటేశ్వరరావు ఆయన భార్య పద్మ 28 గ్రాముల బంగారు ఆభరణాన్ని పాలకమండలి చైర్మన్ శివరామప్రసాద్‌కు అందించారు. కార్యక్రమంలో ఈఓ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గోపాలకృష్ణమూర్తి ఆదర్శనీయులు



గోపాలకృష్ణమూర్తి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఫోరం సభ్యులు, విద్యార్థులు

బాపట్ల అర్బన్ : ప్రఖ్యాత ఇంజినీర్‌గా నోరి గోపాలకృష్ణ మూర్తి అంతర్జాతీయ స్థాయిలో బాపట్ల పేరు ప్రఖ్యాతలను ఇనుమడింపజేశారని పలువురు కొనియాడారు. గోపాలకృష్ణమూర్తి జయంతి సందర్భంగా గురువారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో పటేల్‌నగర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ 1910 ఫిబ్రవరి 16న బాపట్లలో జన్మించిన నోరి బోర్డు స్కూల్లో విద్యాభ్యాసం చేశారని, 1963లో పద్మశ్రీ, 1972లో పద్మభూషణ్ పురస్కారాలను అందుకున్నారని, ఇండో బంగ్లాదేశ్ జాయింట్ రివర్ కమిషన్, బాంబే మెట్రోపాలిటన్ రీజినల్ అథారిటీల చైర్మన్‌గా వ్యవహరించి దేశానికి పలు రకాలుగా సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పి.సి.సాయిబాబు, సొసైటీ కార్యదర్శి వెలగా శివరామయ్య, పురపాలక ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సునీత, ఉపాధ్యాయులు లక్ష్మీ సుజాత, సాంబయ్య, తోట రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజనులకు దుస్తులు, బియ్యం, దోమతెరలు



పేదలకు దుప్పట్లు, బియ్యం, దోమతెరలు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ అధినేత అంజలి తదితరులు

రేపల్లె: నిరాశ్రయులు, గిరిజనులను ఆదుకోవడమే తమ సంస్థ లక్ష్యమని తెనాలికి చెందిన ట్రైబల్స్ చారిటబుల్ ఇండియా ట్రస్ట్ అధినేత రావూరి అంజలి చెప్పారు. పట్టణంలోని వివిధ గిరిజన నివాసాల ప్రజలకు గురువారం ఆమె కొత్త వస్త్రాలు, బియ్యం, దోమతెరలను పంపిణీ చేశారు. దీర్ఘ కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ రేపల్లె పట్టణ సమీపంలోని బేతపూడి గ్రామ కాలువ కట్టలపై నివాసం ఉంటున్న తాటాకుల చంద్రయ్యను తమ సంస్థ గుర్తించి ఆస్పత్రిలో చికిత్స చేయించిందని, అతని రెండు ఊపిరితిత్తులు దెబ్బతిని క్షయవ్యాధికి గురైనట్లు వైద్యులు నిర్ధారించారని, అతనికి ఆరునెలలపాటు చికిత్సకు అయ్యే ఖర్చుతోపాటు పౌష్టికాహారం అందిస్తున్నామని వివరించారు. గిరిజనులకు ఆధార్, ఆరోగ్యశ్రీ కార్డుల మంజూరు కోసం ప్రభుత్వ అధికారులను స్వయంగా కలిసి చర్చిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ రావూరి సురేష్ బాబు, సభ్యులు బొంత కృపమ్మ, అద్దంకి పద్మ, బేతపూడి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కొల్లూరు : ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన గురువారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. ఆవులవారిపాలెంకు చెందిన కనపర్తి రవీంద్రబాబు(35) కొన్ని నెలలుగా అనారోగ్య కారణాలతో బాధపడుతుండటంతో కుటుంబ సభ్యులు చికిత్స చేయిస్తున్నారు. గత ఆదివారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లిన అతను పొలాలకు ఉపయోగించే క్రిమి సంహారక మందు తాగి తిరిగి ఇంటికి వచ్చాడు. కొద్ది సేపటికి అపస్మారక స్థితికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో గుంటూరు జీజీహెచ్‌కు సిఫార్సు చేయగా, బంధువులు తెనాలి, గుంటూరుల్లోని ప్రైవేటు వైద్యశాలలకు తరలించారు. చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుడి భార్య వినయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ శామ్యూల్‌రాజీవ్ కుమార్ తెలిపారు.

సచివాలయం పరిశీలన



వెల్లటూరు సచివాలయంలో సిబ్బందితో మాట్లాడుతున్న రేపల్లె ఆర్డీఓ జగన్నాథం పార్థసారథి

వెల్లటూరు(భట్టిప్రోలు): గ్రామ సచివాలయాల్లో అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రేపల్లె ఆర్డీవో జగన్నాథం పార్థసారథి చెప్పారు. మండలంలోని వెల్లటూరు సచివాలయాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయంలో అందిస్తున్న సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న ఆర్బీకే, సచివాలయ భవనాలను, లేఅవుట్-2, ఎస్టీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి సిబ్బందికి సూచనలు చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఎ.రామ్‌కుమార్, ఆర్ఐ శివరామకృష్ణ, వీఆర్వో వినూష, ఇంజినీరింగ్ అసిస్టెంట్ కె.అనిల్ పాల్గొన్నారు.

సారా తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు



సారా తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకుని మహిళను అదుపులోకి తీసుకున్న రేపల్లె డీఎస్పీ మురళీకృష్ణ, పోలీసులు

నిజాంపట్నం: సారా తయారీ, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ టి.మురళీకృష్ణ హెచ్చరించారు. బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రేపల్లె డీఎస్పీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో గురువారం నిజాంపట్నం మండలం దిండి పంచాయతీ జంపనివారిపాలెం, పరిశావారిపాలెం గ్రామాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ 100 మంది పోలీస్ సిబ్బందితో తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి తనిఖీలు చేపట్టామని వివరించారు. తనిఖీల్లో బెల్లంకొండ వరలక్ష్మి ఇంట్లో ఐదు లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు. వంద లీటర్ల బెల్లపుఊట, సారా తయారీకి ఉపయోగించే గ్యాస్ పొయ్యి, సిలిండర్ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. వరలక్ష్మిపై కేసునమోదు చేసి కోర్టుకు హాజరుపరచనున్నట్లు చెప్పారు. రేపల్లె రూరల్ సీఐ శివశంకర్, టౌన్ సీఐ విజయ్ చంద్ర, అడవులదీవి ఎస్‌ఐ వెంకటరవి, నిజాంపట్నం, నగరం, భట్టిప్రోలు, రేపల్లె టౌన్ ఎస్‌ఐలు పాల్గొన్నారు.

పరీక్షల ఫోబియాను విడనాడాలి



విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ నిర్వహిస్తున్న దృశ్యం

భట్టిప్రోలు: విద్యార్థులు పరీక్షల ఫోబియాను విడనాడాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సెక్రటరీ (నిజాంపట్నం) ట్రైనర్ అండ్ మోటివేటర్ కాశేపల్లి గౌరీశంకర్ తెలిపారు. భట్టిప్రోలు విశ్వశాంతి హైస్కూల్‌లో గురువారం పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. పరీక్షలు దగ్గరపడుతున్న నేపథ్యంలో వచ్చే అడ్డంకులను ఎలా ఎదుర్కోవాలో వివరించారు. భవిష్యత్తులో ఏ రంగాన్ని ఎంచుకుంటే బాగుంటుందనే విషయంపైనా అవగాహన కల్పించారు. పరీక్షల్లో విజయాన్ని ఎలా అందుకోవాలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో హైస్కూల్ కరస్పాండెంట్ ఎంపీ వెంకట్రావు, ఫణి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు జవాబుదారీగా ఉండాలి



గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న జిల్లా పశు సంవర్ధకశాఖాధికారి డాక్టర్ హనుమంతరావు

ఐలవరం(భట్టిప్రోలు): సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ ఎం.హనుమంతరావు సూచించారు. గురువారం భట్టిప్రోలు మండలం ఐలవరం సచివాలయాన్ని సందర్శించారు. సిబ్బంది, వలంటీర్లతో సమావేశం ఏర్పాటు చేసి జగనన్న కాలనీల్లో గృహాల నిర్మాణానికి లబ్ధిదారులను ప్రోత్సహించాలని కోరారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని సూచించారు. గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. గ్రామంలోని మూడు లే-అవుట్లను పరిశీలించి పురోగతిని పరిశీలించారు. లే-అవుట్లలో విద్యుత్ సమస్య నెలకొనడంతో లబ్ధిదారులు ఇటీవల తమ దృష్టికి తీసుకురాగా ఆ సమస్యను పరిష్కరించామని పేర్కొన్నారు. మొత్తం మీద గృహ నిర్మాణాలు గ్రామంలో వేగం పుంజుకున్నాయని తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు, ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖరరావు, పంచాయతీ కార్యదర్శి ఎ.రమాదేవి, పంచాయతీ రాజ్ , గృహనిర్మాణశాఖ ఏఈలు శేతు రామచంద్రరరావు, రావూరి సౌమ్య పాల్గొన్నారు.

నరేంద్రస్వామి కల్యాణోత్సవాలు ప్రారంభం



స్వామిని పెండ్లి కుమారుడిని చేస్తున్న దంపతులు

పెదపులివర్రు(భట్టిప్రోలు): పెదపులివర్రులో కొలువైన చరిత్ర ప్రసిద్ధి గాంచిన బాలా త్రిపురసుందరి సమేత రాజరాజ నరేంద్రస్వామి కల్యాణ మహోత్సవాలు గురువారం పాంచాహ్నిక దీక్షతో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామిని పెండ్లి కుమారుడిని చేసే ముందు పలువురు దంపతులు పసుపు కొట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామానికి చెందిన కొసరాజు శశికుమార్ సోదరులు, దివంగత కొసరాజు అఖిలాండేశ్వరి కుటుంబ సభ్యులు, జువ్వలపాలెంకు చెందిన వేములపల్లి రాఘవయ్య ఉభయ దాతలుగా వ్యవహరించారు. పూజలను అర్చకులు ఆమంచి సృజన్ కుమార్ శాస్త్రయుక్తంగా నిర్వహించారు. రాత్రి ధ్వజారోహణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమాన్ని ఈఓ మేకా సాంబశివరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ జంపని అంజయ్య, సభ్యులు పర్యవేక్షించారు. శుక్రవారం స్వామికి నెమలి వాహనంపై గ్రామోత్సవం నిర్వహించనున్నారు.

పదోతరగతి విద్యార్థులకు మోడల్ పరీక్షలు



ఐలవరంలో పదో తరగతి మోడల్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

భట్టిప్రోలు: ఎస్ఎఫ్ఐ, యూటీఎఫ్, జేవీవీ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా పరిధిలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రజ్ఞా వికాసం పదో తరగతి మోడల్ పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి.మనోజ్‌కుమార్ మాట్లాడుతూ నిత్యం విద్యార్థుల సమస్యలపై పోరాడే ఎస్ఎఫ్ఐ విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహించేందుకు ఈనెల 16, 17 తేదీల్లో బాపట్ల జిల్లా వ్యాప్తంగా మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ కె.లక్ష్మణరావు ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో సీసీఈ విధానంలో పరీక్ష పేపర్లు రూపొందించినట్టు వివరించారు. కార్యక్రమంలో యూటీఫ్ భట్టిప్రోలు మండల శాఖ నాయకులు వి.సురేష్ కుమార్, ఎం.శ్రీనివాసరావు, మగ్బుల్ బాషా, వెంకటేశ్వరరావు, వెంకట్రావు పాల్గొన్నారు.

భక్తి'ప్రభ'త్తులు

కేదారేశ్వరుని కల్యాణోత్సవానికి సన్నాహాలు






ప్రత్యేకంగా అలంకరించిన ప్రభ, గూడుబళ్లు

సూరేపల్లి(భట్టిప్రోలు): సూరేపల్లి గ్రామంలో కొలువైన శ్రీ కేదారేశ్వర వాయు లింగ ఆలయంలో శివ పార్వతుల కల్యాణం, తిరునాళ్లకు సన్నాహాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. తిరునాళ్ల కోసం ప్రత్యేకంగా ప్రభను, గూడు బళ్లను అందంగా తీర్చిదిద్దారు. శుక్రవారం సాయంత్రం నుంచి కల్యాణోత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. శనివారం ఉదయం ఐదు గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు స్వామికి అభిషేకాలు నిర్వహించనున్నారు. ఆ రోజు మధ్యాహ్నం నుంచి స్వామి ప్రభ ఊరేగింపు జరగనుందని వివరించారు. రాత్రి 12 గంటలకు శివ కల్యాణం జరగనుందని పేర్కొన్నారు. భక్తులకు శివరాత్రి పర్వదినాన ఉదయం 5 నుంచి రాత్రి 11 గంటల వరకు అల్పాహారం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

రజత 'నాగాభరణాయా'..



పెదపులివర్రు(భట్టిప్రోలు): ప్రముఖ దర్శకులు, కళాతపస్వి కె.విశ్వనాథ్ స్వగ్రామమైన పెదపులివర్రులో కొలువైన అతి ప్రాచీన బాలా త్రిపురసుందరీ సమేత రాజరాజ నరేంద్ర స్వామి (శివాలయం) ఆలయానికి విశ్వనాథ్ జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు రజత నాగాభరణం తయారు చేయించారు. విశ్వనాథ్ కుటుంబ సభ్యుల తరఫున గ్రామానికి చెందిన వేములపల్లి రాఘవయ్య కార్యనిర్వాహణాధికారి మేకా సాంబశివరావుకు ఈ నాగాభరణాన్ని గురువారం అందజేశారు. కార్యక్రమంలో దేవాలయ అర్చకులు ఆమంచి సృజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.